క్లుప్తంగా

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

చీమకుర్తి రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఎంపీపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రాఘవేంద్ర, వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ అక్బర్, ప్రధాన కార్యదర్శి చలువాది శ్రీనివాసరావు, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, నాగార్జున పాల్గొన్నారు.

250 మంది పేదలకు అన్నదానం

సంతనూతలపాడు: సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు 33వ వారం అన్నదానం చేశారు. ఎన్ఆర్ఐ వేజెండ్ల సిరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 250 మందికి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వృద్ధునికి నిత్యావసరాలు, బియ్యం, అందజేశారు. నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థికి ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10 వేలు అందజేశారు. ట్రస్ట్ ఫౌండర్ పాతూరి సంపత్, ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, సెక్రటరీ చివుకుల రాంగోపాల్, జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

మృతవీరుల స్ఫూర్తిని కొనసాగిద్దాం



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

చీమకుర్తి రూరల్: భీమా కోరేగావ్ మహార్ మృతవీరుల స్ఫూర్తిని కొనసాగిద్దామని, ఆ వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకట్రావు అన్నారు. మండలంలోని కేవీపాలెంలో విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అశువులు బాసిన మహార్ వీరులను స్మరించుకుంటూ దళిత పీడిత కులాల ప్రజలు ఆ చైతన్యంతో ముందుకు సాగాలని వెంకట్రావు పిలుపునిచ్చారు. అనంతరం కేవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై కోటి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు జార్జ్, దాసరిఅంకయ్య, పోతురాజు, రాంబాబు, ఆర్.అంకారావు, చక్రపాణి, వి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, చుండూరి రవిబాబు



చుండూరి రవిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకులు



చీమకుర్తిలో కేకును కట్ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కోటి ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..

చీమకుర్తి:

నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మంగళవారం రాత్రి నుంచే వేడుకల సందడి మొదలైంది. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో బుధవారం చీమకుర్తిలోని బూచేపల్లి కమలాకర్ పార్కులో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అభిమానులందరికీ పంచిపెట్టారు. తొలుత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి, సినీ హీరో బూచేపల్లి కమలాకర్‌రెడ్డి స్మారకాలను పుష్పాలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. చీమకుర్తితో పాటు దర్శి నియోజకవర్గం నుంచి వచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నందిని దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. పోకూరి రామకృష్ణారెడ్డి, చింతకింది అశోక్, బండ్ల కొండలు, బడే దశరధరామిరెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తి రూరల్: ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీపీని సన్మానించారు. ఎంపీడీఓ రాఘవేంద్ర, పరిపాలన అధికారి వి.శ్రీనివాసరావు, ఈఓఆర్డీ పి.అజిత, ఏపీఎం రాఘవ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ బి.విజయను ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఈఓఆర్డీ ఎం రమణమ్మ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పారిశ్రామికవేత్త వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్‌రావును ఆయన కార్యాలయంలో సంతనూతలపాడు వాసవీ క్లబ్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు వేమూరి శేషారావు, సెక్రటరీ వి.ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు వేమా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు జి.బద్రినారాయణ, చక్కా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను పార్టీ మండల నాయకులు కలిశారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు దుంపా యలమందారెడ్డి, నాయకులు కత్తినేని శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహంతుల్లా, ఎస్కే మస్తాన్, సుబ్బారావు, కె.నాగాంజనేయులు తదితరులు కలిశారు.



నాగులుప్పలపాడు బాప్టిస్టు చర్చిలో క్యాండిల్ సర్వీస్

నాగులుప్పలపాడు: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులకు పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. అర్ధరాత్రి నుంచే ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మద్దిపాడు: నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎంపీపీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మూసా, సీనియర్ మెంబర్లు నల్లూరి మహేష్, ప్రసన్న ఆంజనేయరెడ్డి ఎంపీటీసీ ఏసుదాసు, సర్పంచులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన 'నూతన' సంబరాలు

ఒంగోలు సిటీ: నూతన సంవత్సర వేడుకలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సందడిగా మారింది. ఆ పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు 50 కేజీల కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులతో సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యే బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఒంగోలు నియోజకవర్గ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి చుండూరి రవిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి, లిడ్‌క్యాప్ మాజీ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు, లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, నాయకులు దామరాజు క్రాంతికుమార్, కార్పొరేటర్లు ఇమ్రాన్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్, ఆళ్ల రవీంద్రారెడ్డి, లంకపోతు అంజిరెడ్డి, వీఆర్సీ రెడ్డి, మండవ అప్పారావు, పెద్దిపోగు కోటేశ్వరరావు, రొండా అంజిరెడ్డి, నాగూర్, మీరావలి, వెన్నపూస వెంకటరెడ్డి, భూమిరెడ్డి రమణమ్మ, బొప్పరాజు జ్యోతి, టి.మాధవి, బత్తుల ప్రమీల, బడుగు ఇందిర, జి.మేరి, వి.వాణి, ప్రసన్న, పిగిలి శ్రీనివాసరావు, చిన్నా, జనార్దన్‌రెడ్డి, నాగం వెంకటరావు, బెల్లంకొండ రమణమ్మ, నరాల రమణారెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి కె.వి.రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, దాసరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరవది గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు చుండూరి రవిబాబును సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, నాయకులు పెరకం సుబ్బారావు, దేవరపల్లి కోటేశ్వరరావు, మేడికొండ కోటేశ్వరరావు, తుమ్మ కోటేశ్వరరావు, మన్నె చిరంజీవి, మిడకాల కృష్ణ, సాట్లూరి అంకారావు, కోటు వెంకటరావు, పోలవరపు చైతన్య, ముప్పవరపు వాసు, లక్ష్మీరెడ్డి, పేర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మలను సన్మానిస్తున్న సంతనూతలపాడు నేతలు



కేక్ కట్ చేస్తున్న మారం వెంకారెడ్డి



చుండూరికి శుభాకాంక్షలు తెలుపుతున్న కరవది వైఎస్సార్ సీపీ నాయకులు



చీమకుర్తి నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు



ఎంపీపీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



మద్దిపాడు: నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి

శిద్దాకు శ్రేయోభిలాషుల శుభాకాంక్షలు



గజమాలతో శిద్దా దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఒంగోలు సిటీ: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శిద్దా నివాసానికి అభిమానులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్స్ సీఓఓ ఎం.శివరామ్ పవన్, ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా దంపతులు కట్ చేశారు. అనంతరం శిద్దా దంపతులను గజమాలతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, శిద్దా పాండురంగారావు, శిద్దా పెద్దబాబు, శిద్దా హనుమంతరావు, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్ తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్పీకి చుండూరి శుభాకాంక్షలు

ఒంగోలు సిటీ: ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్పీ దామోదర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చుండూరి

ఈ పంట నమోదు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి పావని

సంతనూతలపాడు: రైతులు సాగు చేసిన పంటలను ఈ పంటలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి పి.పావని అన్నారు. మండలంలోని పేర్నమిట్ట–2, కామేపల్లివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్సు ప్రీమియం చెల్లించిన రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకుంటేనే బీమా వర్తిస్తుందన్నారు. రైతులంతా రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి త్వరితగతిన ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. పలు రకాల బ్యాంకు సమస్యలతో పీఎం కిసాన్ నగదు రైతులు ఖాతాల్లో జమ కాకుండా ఆగిపోయి ఉన్న రైతులు వెంటనే పోస్టాఫీసులో బ్యాంక్ ఖాతాను ఓపెన్ చేసుకుంటే పీఎం కిసాన్ నగదు రైతుల ఖాతాల్లో తప్పనిసరిగా జమవుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జానకి, దుర్గాప్రసాద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

క్విస్ కళాశాలలో ఘనంగా వేడుకలు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సూర్యకళ్యాణ్ చక్రవర్తి, శ్రీచరిత

ఒంగోలు సిటీ: నూతన సంవత్సర వేడుకలను ఒంగోలులోని క్విస్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా క్విస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, కుమార్తె శ్రీచరిత హాజరయ్యారు. కేక్ కట్ చేసిన అనంతరం కళాశాల నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 2024లో క్విస్ కళాశాల ఎన్నో విజయాలు సాధించిందని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయడం వల్లే అది సాధ్యమైందని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, ఫార్మసి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, క్విస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కమలేశ్వరి, డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్‌వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



ఏపీ వైఎస్సార్ టీఏ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జాలిరెడ్డి



ఏకేయూలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు



టీచర్స్ గిల్డ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏడీ ఉదయభాస్కర్

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మట్టిగుంట మహేశ్వరరావు ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను రాష్ట్ర శాఖ గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి ఒంగోలులోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. అసోసియేషన్‌ను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వరరావు, పర్వతం రమణారెడ్డి కోరారు. కార్యక్రమంలో కోశాధికారి కృష్ణప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, ఒంగోలు పట్టణ అధ్య క్షులు పల్లప్రోలు శేషిరెడ్డి, కృష్ణకుమార్, రామకృష్ణ, సుబ్బారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఏకేయూలో..

ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలో వీసీ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబులను, సీడీసీ డీన్ ప్రొఫెసర్ సోమశేఖరలను బోధన, బోధనేతర సిబ్బంది, బి.ఎడ్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు వెంకటేశ్వరరావు, దివి రమేష్, గఫార్‌ఖాన్, చంద్రరావు, ఎల్.వి.రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,డిగ్రీ కళాశాలల ప్రతినిధులు సూర్య, నారాయణ, సుబ్బారావు తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తిని వీసీ, రిజిస్ట్రార్ సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమోహనరావు, వైస్ ప్రిన్సిపాల్ నిర్మలామణి, డాక్టరు అంచుల భారతిదేవి, కృష్ణారావు, డీడీ డాక్టర్ దేవి వరప్రసాద్, పిల్లి వెంకటరావు, డాక్టర్ శ్రీనివాస్, దూదేకుల హసన్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ గిల్డ్ ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నూతన క్యాలెండర్‌ను జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఉదయభాస్కర్ ఆవిష్కరించినట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటరావు, సీహెచ్.ప్రభాకరరెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.